క్లుప్తంగా

నేడు విద్యుత్ అదాలత్

కురిచేడు: స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ అదాలత్ సోమవారం మధ్యాహ్నం వరకు జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ సుబ్బారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ పాల్గొంటారని, విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేయాలన్నారు.

పాత మల్లాపురంలో మంచినీటి కష్టాలు

బేస్తవారిపేట: మండలంలోని పాత మల్లాపురంలో విద్యుత్ మోటార్ మరమ్మతులకు గురికావడంతో మంచి నీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. నెల రోజుల క్రితం త్రిఫేజ్ విద్యుత్ మోటార్ మరమ్మతులకు గురైంది. పలుమార్లు పంచాయతీ కార్యదర్శి దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో మంచి నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ మోటార్‌ను రిపేర్ చేయకపోవడంతో ఓవర్‌హెడ్‌ట్యాంక్‌కు నీటి సరఫరా కావడం లేదు. ఎస్సీ కాలనీలోని పబ్లిక్, గృహాల్లోని కుళాయిలకు నీటి సరఫరా నిలిచిపోయింది.

వాహనాల వేగనియంత్రణకు చర్యలు

పొదిలి రూరల్: పొదిలి మండలంలో డేంజర్ జోన్లుగా గుర్తించిన పలు ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఒంగోలు-కర్నూలు రహదారిపై పొదిలి-కంభాలపాడు, పొదిలి-తలమల్ల మధ్య, పొదిల-దర్శి రోడ్డులోని మల్లవరం వద్ద, మార్కాపురం-పొదిలి రోడ్డులోని మాదాలవారిపాలెం సమీపంలో వాహనాల వేగ నియంత్రణకు ఎస్సై వెంకట సైదులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాత్రి వేళలో వేగంగా వచ్చే వాహనదారులకు బోర్డులు కనిపించేలా రేడియం స్టిక్కర్లు అంటించినట్లు చెప్పారు.


మార్కాపురం : శైలపుత్రిగా జగదాంబ అమ్మవారు


మార్కాపురం : రాజ్యలక్ష్మి అలంకారంలో అమ్మవారు


బేస్తవారిపేటలో కన్యకాపరమేశ్వరీదేవి అలంకారంలో వాసవీమాత


సోమవారిపేటలో చౌడేశ్వరీ అలంకారంలో అమ్మవారు


కంభంలో వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి అలంకరణలో అమ్మవారు


యర్రగొండపాలెంలో ప్రత్యేకాలంకరణలో వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు


రాజ్యలక్ష్మి సమేత తిరుమనాథస్వామికి పూజలు చేస్తున్న ఉభయదాతలు

శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

యర్రగొండపాలెం: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారు ప్రత్యేకాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మహిళా భక్తులు 102కలశాలతో పట్టణంలో గ్రామోత్సవం చేశారు. ఆయా కార్యక్రమాలను దేవస్థానం కమిటీ నిర్వాహకులు సూరె వెంకట ప్రసాద్, గుర్రం కృష్ణమూర్తి, గ్రంధి రమణారావు, రెడ్డి నరసింహరావు, కొత్తమాసు హరీష్, పొట్టి రవికుమార్, భవనాశి విజయ్‌బ్రహ్మం పర్యవేక్షించారు.

రాజ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు

పెద్దారవీడు: మండలంలో చట్లమిట్ల పంచాయతీ రాజంపల్లెలో గొడ్రాలికొండ తిరుమలనాథస్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు భవానిప్రసాద్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. రాజ్యలక్ష్మి అమ్మవారికి పట్టువస్త్రాలు, ఆభరణాలు, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. రాజ్యలక్ష్మి అమ్మవారు శుద్ధలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమించారు. ఉభయదాతలుగా అఖిల భారత రెడ్ల సత్రం సభ్యులు, బచ్చు వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బారావు, శ్రీనివాసరావు, రామకృష్ణల దంపతులు వ్యవహరించారు. గ్రామాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు.

శైలపుత్రిగా జగదాంబ దేవి

మార్కాపురం టౌన్: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా పట్టణంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవస్థానంలో జగదాంబదేవి అమ్మవారిని శైలపుత్రిగా అలంకరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జొన్నబొట్ల రాముశర్మ, గుంటక సుబ్బారెడ్డి, గ్రంధే సురేంద్రనాథ్ బాబు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారిని బ్రహ్మచారినిగా అలంకరించనున్నారు. జ్ఞాన సరస్వతీదేవి అమ్మవారికి అర్చకులు విశేషపూజలు నిర్వహించారు. ఈనెల 20న మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవీమాతను కన్యకాపరమేశ్వరిగా అలంకరించారు. లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో అమ్మవారు రాజ్యలక్ష్మీదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. పట్టణంలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని ఆదిలక్ష్మిగా అలంకరించగా.. భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.

కన్యకాపరమేశ్వరి అలంకారంలో వాసవీమాత


యర్రగొండపాలెంలో 102 కలశాలతో గ్రామోత్సవంలో మహిళా భక్తులు

బేస్తవారిపేట: మండలంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలు ఆలయాలను విద్యుత్ దీపాలు, తోరణాలతో సుందరంగా అలంకరించారు. వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారిని కన్యకాపరమేశ్వరీదేవిగా, సోమవారిపేటలో చౌడేశ్వరీదేవి ఆలయంలో చౌడేశ్వరీదేవిగా, లలితాబింకా ఆలయంలో అమ్మవారిని శ్రీ శైలపుత్రిగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో అఖండస్థాపన, కుంకుమార్చన చేశారు.

వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి అలంకరణలో అమ్మవారు

కంభం: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం కంభంలో ఘనంగా ప్రారంభించారు. ఉదయం కలశ స్థాపన, నవగ్రహ జపాలు, సప్తశతి పారాయణం, రుద్రాభిషేకం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిశాల వద్ద నుంచి కలశాలతో రామాలయం వరకు గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రికి అమ్మవారు వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

రాజరాజేశ్వరి అలంకరణలో అమ్మవారు

గిద్దలూరు రూరల్: దసరా శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా పట్టణంలోని వాసవీ కన్యాకా పరమేశ్వరి అమ్మవారిశాలలో అమ్మవారు ఆదివారం భక్తులకు రాజరాజేశ్వరి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించారు. అద్దాల మండపంలోని అమ్మవారిని ప్రత్యేక ఊయలలో ఉంచి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు గర్రె వెంకట సత్యనారాయణ, కార్యదర్శి తుమ్మలపెంట సత్యనారాయణ, కోశాధికారి చిన్ననరసింహారావు, సహాయ కార్యదర్శులు దమ్మాల జనార్ధనరావు, గర్రె వెంకట ప్రసాదరావులు భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేశారు. వీరన్న బావి సమీపంలోని కాళికాంబ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. నల్లబండ బజారులోని దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని స్వర్ణకవచాలంకృత దుర్గాదేవిగా అలంకరించారు. నరవ రోడ్డులోని కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


అమ్మవారిశాలలో రాజరాజేశ్వరి అలంకరణలో అమ్మవారు

అబ్దుల్ కలాంకు ఘన నివాళి


కలాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు


తర్లుపాడులో కలాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యులు

మార్కాపురం టౌన్: మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం యువతకు ఆదర్శమని డాక్టర్ సామ్యేల్ జార్జ్ ఇంజినీరింగ్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజబాబు అన్నారు. కలాం జయంతిని పురస్కరించుకుని కళాశాలలోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భావి భారత ఇంజనీర్లు కలాంను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ మస్తానయ్య, కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కుమార్, ఎన్‌సీసీ అధికారి అనీల్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల డైరెక్టర్ విశాల్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

తర్లుపాడు: భారత రత్న మజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను తర్లుపాడులో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు జగన్‌బాబు, నెహ్రూ యూత్ అధ్యక్షుడు పుల్లయ్య, స్థానిక జెడ్పీ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, నజీర్ అహ్మద్, పీడీ నాయుడు, జె.జనార్దనరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గంగిశెట్టికి అబ్దుల్‌కలాం అవార్డు ప్రదానం

మార్కాపురం: పట్టణానికి చెందిన వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంగిశెట్టి కిరణ్‌కుమార్ సేవా కార్యక్రమాలను గుర్తించి గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ నిర్వాహకులు ఆదివారం మార్కాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం జాతీయ అవార్డు అందించారు. కిరణ్ మార్కాపురం ప్రాంతంలో పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ తన వంతు సహకారం అందిస్తున్నారని, కరోనా సమయంలో వేలాది మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారని ఫౌండేషన్ నిర్వాహకులు జి.చెన్నకేశవులు తెలిపారు.


పురస్కారాన్ని అందుకుంటున్న కిరణ్

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

తాళ్లూరు(ముండ్లమూరు): మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఏఎస్ఐ మోహనరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు కూకట్ల వీర్రబ్రహ్మం, లక్కవరం సర్పంచ్ నన్నం వరలక్ష్మీవెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పిల్లలను గ్రంథాలయాలకు పంపాలి

మార్కాపురం: దసరా సెలవుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను మార్కాపురం పట్టణంలోని శాఖా గ్రంథాలయానికి పంపాలని గ్రంథపాలకుడు జీవీ శివారెడ్డి, ఉపాధ్యాయుడు ఓ.రవిశేఖర్‌రెడ్డి కోరారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రంథాలయంలో సభ్యత్వం పొంది తమకు కావాల్సిన పుస్తకాలను ఇళ్లకు తీసుకువెళ్లి చదువుకోచ్చని తెలిపారు. అనంతరం పలువురు విద్యార్థులతో నీతి కథలు చదివించారు.

తర్లుపాడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. దసరా సెలవులను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులను ఉత్సాహపరిచేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. కథలు చెప్పించడం, వినిపించడంతోపాటు ఆట పాటలు నిర్వహించారు.

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని సర్పంచ్ చిత్తూరి హారిక ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్తూరి హారిక గ్రంథాలయం ప్రాముఖ్యత తెలయజేశారు. స్కూల్ అసిస్టెంట్ నాగమూర్తి మాట్లాడుతూ పిల్లలకు గ్రంథాలయాల విశిష్టతను తెలియజేశారు. కరుణాకర్, గ్రంధపాలకులు తదితరులు పాల్గొన్నారు.


చదవడం మాకిష్టంలో పాల్గొన్న గ్రంథ పాలకుడు శివారెడ్డి

పెద్దారవీడు: స్థానిక గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం ప్రారంభించారు. తొలుత భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రంథపాలకుడు ఏర్వ వెంకటేశ్వరరెడ్డితో పాటు స్థానికులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు పుస్తకపఠనం, కథలు చెప్పించడం, క్యారమ్స్, చెస్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో 20 మంది విద్యార్థులు పాల్గొన్నారు.


తర్లుపాడు గ్రంథాలయంలో విద్యార్థులతో లైబ్రేరియన్


పెద్దారవీడు గ్రంథాలయంలో క్యారమ్స్ ఆడుతున్న విద్యార్థులు

ఆర్యవైశ్య నూతన సత్రం ప్రారంభం

త్రిపురాంతకం: శ్రీబాలా త్రిపురసుందరీదేవి ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించిన ఆర్యవైశ్య అన్నదాన సత్రాన్ని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రారంభించారు. త్రిపురాంతకం అమ్మవారి ఆలయం వద్ద నిర్మించిన సత్రం దసరా నవరాత్రుల సందర్భంగా ప్రారంభమైంది. చీతిరాల హనుమంతరావు, ఉమమహేశ్వరరావు, మల్లికార్జున్, జీ సునీల్ కుమార్, మునీంద్ర, గ్రామసర్పంచ్ పొన్న వెంకట లక్ష్మి తదితరులు ఉన్నారు.


మంత్రిని సత్కరిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు

ఎంపీ మాగుంటకు ఎమ్మెల్యే అన్నా జన్మదిన శుభాకాంక్షలు




ఎంపీ మాగుంటకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్/మార్కాపురం: ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆదివారం ఆయనను ఒంగోలులో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఇటువంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వారితో పాటుగా రాచర్ల మాజీ జెడ్పీటీసీ రంగసాయి పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి తాళ్లూరు, ముండ్లమూరు మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు ఆదివారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలులో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, ఐవీ సుబ్బారెడ్డి, బంకా రమణమ్మనాగిరెడ్డి, చింతా శ్రీనివాస రెడ్డి, సర్పంచ్‌లు కోటా శివలక్ష్మి వెంకటరామిరెడ్డి, గీతాంజలి, కోటా రామిరెడ్డి, ఎంపీటీసీ ప్రభుదాసు, శివశంకర రెడ్డి, కోటిరెడ్డి, లక్కిరెడ్డి సుబ్బారెడ్డి, అశోక్‌రెడ్డి, మేడగం భాస్కరరెడ్డి పాల్గొన్నారు.


ఎంపీ మాగుంటకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

లివర్ బాధితుడికి రూ.50 వేలు ఆర్థిక సాయం

మార్కాపురం: మార్కాపురం పట్టణానికి చెందిన కటికల కీర్తికి లివర్ మార్పిడి కోసం పట్టణంలోని హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించినట్లు ప్రముఖ వైద్యులు డాక్టర్ పగడాల లక్ష్మీరెడ్డి తెలిపారు. బొబ్బ ఉదయభాస్కర్‌రెడ్డి, గోళ్ల పాండురంగారావు, టి.సుబ్రమణ్యం, పి.శ్రీనివాసరావు, కె.శ్యామ్, సూరే ప్రసాద్ ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. ఆపరేషన్‌కు మొత్తం 25 లక్షల రూపాయలు ఖర్చవుతుందని, దాతలు స్పందించి ఆర్థిక సహాయం అందించాలని డాక్టర్ లక్ష్మీరెడ్డి విజ్ఞప్తి చేశారు.


రూ.50 వేల నగదు అందిస్తున్న లక్ష్మీరెడ్డి తదితరులు

ప్రతి ఒక్కరికీ పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

గిద్దలూరు రూరల్: ప్రతి ఒక్కరికి పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని మెప్మా సిటీ మిషనర్ మేనేజర్ అందుగుల ప్రసాద్ అన్నారు. ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మెప్మా కార్యాలయంలో ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మెప్మా డీఈఓ వేణుగోపాలరావు, ఎస్ఎల్ఎఫ్ రిసోర్స్ పర్సన్స్, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: పంచ హ్యాండ్ వాష్ డే సందర్భంగా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం చేతుల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం కృపమ్మ మాట్లాడుతు భోజనం చేసేముందు, దగ్గిన, తుమ్మిన, మలవిసర్జన తరువాత, ఆరుబయటకు వెళ్లి వచ్చిన సమయంలో చేతులు శుభ్రంచేసుకోవాలని సూచించారు.

మన ఆరోగ్యం మన చేతుల్లోనే..

బేస్తవారిపేట: మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ఫాదర్ గుర్రం జాన్ రంగయ్య అన్నారు. స్థానిక టీచర్స్ కాలనీలోని బిలీవర్స్ ఈస్ట్రన్ చర్చిలో గ్లోబల్ హాండ్ వాషింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు భోజనం చేసేముందు చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవడంతో అనేక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం చల్లగాలి అనిత, చర్చి నిర్వాహకులు రూత్ ప్రశాంతి, పాలు బాబు పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి ట్రై సైకిల్ పంపిణీ

దొనకొండ: మండలంలోని గంగదేవిపల్లి పంచాయతీ పరిధి పెద్దగుడిపాడు ఎస్సీ కాలనీకి చెందిన దివ్యాంగ బాలిక గన్నేపల్లి కోటేశ్వరిరికి బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రై సైకిల్ ఆదివారం పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ కర్నాటి ప్రసన్నాంజనేయ రెడ్డి దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా ఆయన స్పందించారు.


దివ్యాంగురాలికి ట్రై సైకిల్ పంపిణీ చేస్తున్న నాయకులు

17 నుంచి గొట్లగట్టులో గడప గడపకు మన ప్రభుత్వం

కొనకనమిట్ల: ఈనెల 17 నుంచి మండలంలోని గొట్లగట్టు సచివాలయ పరిధిలోని నాయుడుపేట ఎస్సీ కాలనీ, నాయుడుపేటలో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు మోరా శంకర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. గొట్లగట్టులో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వలంటీర్లు, జగనన్న గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొనాలని తెలిపారు. 18వ తేదీ సాయంత్రం వెలుగొండరాయునిపల్లి బీసీ, ఎస్సీ కాలనీ, గొట్లగట్టు హరిజన కాలనీ, తుంగనగర్ బీసీ కాలనీల్లో, 19న ఉదయం 7.30 గంటలకు గొట్లగట్టు గ్రామంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ప్రారంభిస్తారన్నారు. సమావేశంలో సొసైటీ చైర్మన్ ఉడుముల కాశిరెడ్డి, ఉప సర్పంచ్ తాడి కోనేటిరెడ్డి, కన్వీనర్లు ఏడుకొండలు, ఎం.వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ యు.పెద్దవెంకటయ్య, జి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశమైన కార్యకర్తలు